www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
సోమవారం 07 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 306 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



**నేడు ప్రపంచ దేశాలు సైతం హిందూ ధర్మం, సంప్రదాయాల వైపు చూస్తున్నాయి**

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..

## కన్నుల పండుగగా జరిగిన సీతారాముల కల్యాణోత్సవం

ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు-ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం దంపతులు

కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న మంత్రులు- అధికారులు





(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 6 :
భద్రాచలం శ్రీ సీతారామ స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

2 లో..

## రాష్ట్రంలో ప్రతి పేద సన్న బియ్యం తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

సారపాక లో సహపంక్తి భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

సన్న బియ్యం లబ్ధిదారుడు బూరం శ్రీనివాస్ ఇంట్లో మంత్రులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన సీఎం

సన్న బియ్యంతో పాటు ఉచిత బస్సు సౌకర్యం, 5 వందలకు గ్యాస్ సిలిండర్,2 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల వివరాలను తులసమ్మ సీఎం అడిగి తెలుసుకున్నారు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో ఏప్రిల్ 6:



రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో ఓ లబ్దిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదివారం నాడు స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. భద్రాచలం శ్రీ సీతారామ స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం బూర్గంపాడు మండలం సారపాకలో సన్నబియ్యం లబ్దిదారుడు బూరం శ్రీనివాస్ ఇంట్లో

2 లో..



## ముషీరాబాద్‌లో బీజేపీ పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం

● పార్టీ కార్య కర్తలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ లక్ష్మణ్





వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 6:
భారతీయ జనతా పార్టీ (బీజేపీ)45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ బూత్ నెంబర్ 271, 272 అశోక్ నగర్ సర్కిల్ లో బీజేపీ పార్టీ జెండాను ఎం.పి రాజ్యసభ, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ్ ఆవిష్కరించారు , ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లోఎంపీ లక్ష్మణ్ పాల్గొన్ని పార్టీ కార్య కర్తల కు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్ ,అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్ , డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు

సచివాలయంలో ఏఐసీసీ ఇంఛార్జీ రివ్యూ చేయడమేం?

తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది

తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు

అవినీతి కాంగ్రెస్ పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది

కాంగ్రెస్ సర్కార్ పై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 06:
బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...

దేశ ప్రజలకు, కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని మండిపడ్డారు. సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటన్నారు. "రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం. కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడమేంది? సచివాలయంలో కాంగ్రెస్ నేత రివ్యూ చేయడమేంది? తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?" మండిపడ్డారు.



మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ.

జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం.

వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటినం.స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదే. చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం.

మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదు.

2 లో..

## పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి.గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:
పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు జిల్లా పార్టీ కార్యాలయం న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి.గోడం నగేష్ ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ జిల్లా కలిసి జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనీ మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజారోహణం చేసి మహనీయుల చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. వారితో పార్టీ నాయకులు తాటిపెల్లి రాజు గారు, ఆకుల ప్రవీణ్ వేద వ్యాస్.మహేందర్ లాలా మున్నా జోగురవి ధోని జ్యోతి సంతోష్ కృష్ణ యాదవ్ భుమేస్, చంద్రకాంత్, అశోక్ రెడ్డి.బుమన్న. రాజన్న తదితరులు పాల్గొన్నారు



## సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:
ఆదివారం రోజున శ్రీరామనవమి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లో పలుచోట్ల సీతారాముల కళ్యాణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, ఉమామహేశ్వర్, జైస్వాల్, సాయి, అభిషేక్, జగదీష్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చింతన్ శివిర్ కార్య క్రమంలో పాల్గొనున్న మంత్రులు పొన్నం, సీతక్క

● మంత్రులతో పాటు రాష్ట్ర ఉన్నత స్థాయి బీసీ, ఎస్సీ శాఖల అధికారులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 6:



ఆది వారం నాడు శంషాబాద్ విమానాశ్రయం నుండి డెహ్రాడూన్ లో జరిగే చింతన్ శివర్ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లు ,సామాజిక న్యాయం

2 లో..

## బీజేపీ, బిఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ..

● కాంగ్రెస్ పోటీ లో లేదు మేము బీజేపీకి మద్దతు ఇచ్చే పరిస్థితి ఉండదు.

● బలం లేని చోట బీజేపీ ఎలా గెలుస్తుంది...?

● పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ , బిఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బీజేపీ నామినేషన్ వేసిందని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హైదరాబాద్ స్థానిక సంస్థలకు ఉన్న మొత్తం 112 ఓట్లలో బీజేపీ కి కేవలం 27 ఓట్లు మాత్రమే ఉన్నాయని, బిఆర్ఎస్ - 23, కాంగ్రెస్ -13 ఎంఐఎం -49 ఉన్నాయి మాకు బలం లేకపోవడం వల్లే బరిలో నిలవలేదని పేర్కొన్నారు. అప్పుడు బీజేపీ గెలుపు ఎలా సాధ్యం

2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## రాష్ట్రంలో ప్రతి పేద సన్న బియ్యం తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,కొండా సురేఖ ,పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లబ్ధిదారుడి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు తులసమ్మను వివరాలు అడిగారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని చెప్పిన తులసమ్మ, ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నుంచి ఆరా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని తులసమ్మ ఆనందం వ్యక్తం చేశారు.

## కన్నుల పండుగగా జరిగిన సీతారాముల కల్యాణోత్సవం





రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దంపతులు ఈ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి – గీతారెడ్డి దంపతులు స్వామివారి ఆశీర్వచనం తీసుకున్నారు. కాగా మిథిలా స్టేడియంలో జరిగిన ఈ సీతారాముల కళ్యాణ వేడుకలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , అధికారులు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. కాగా సీఎం వచ్చిన సందర్భంగా ఆలయ ప్రాంగణం తో పాటుగా ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, అలాగే శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సతీమణి గీతా రెడ్డి తో కలిసి సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. వేద మంత్రాలు, ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

## రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అన్ని రాష్ట్రాలను సమాన ధృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే. రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమే. కిలోకు రూ. 37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదే. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ. 10 లే. అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?. రూ. 10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా?. ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది. బీజేపీ కార్యకర్తలారా....గ్రామగ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి. వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలి. తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు. జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం. మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారం. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారు. పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయింది. హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటన్నయ్. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్...దేశభక్తి పార్టీ బీజేపీ. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో...హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్. చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్.

## నేడు చింతన్ శివిర్ కార్య క్రమంలో పాల్గొనున్న మంత్రులు పొన్నం, సీతక్క

సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా,,వీరేంద్ర కుమార్ అధ్యక్షతన ఈనెల 7,8 తేదీల్లో డెహ్రాడూన్ లో జరగనున్న చింతన్ శివిర్ కార్యక్రమం. చింతన్ శివిర్ లో పాల్గొననున్న దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చేసిన వెనుకబడిన తరగతుల , షెడ్యూల్ కులాలు , షెడ్యూల్ తెగల కు చెందిన వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులు,రెండు రోజుల పాటు డెహ్రాడూన్ లో జరగనున్న ఈ చింతన్ శివిర్ లో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలు , వారి సంక్షేమం ,అభివృద్ధి ,దేశానికి దిక్సూచిగా కుల గణన ,బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాల పై ప్రసంగించనున్న రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,అలాగే తెలంగాణ రాష్ట్రంలో వయవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలు తదితర అంశాలపై ప్రసంగించనున్న మంత్రి సీతక్క ,ఈ చింతన్ శివిర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ శాఖల ద్వారా ఉన్న చట్టాలు , అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రాలు ,కేంద్రం కలిసి పని చేసే అంశం పై చర్చ జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులు ,షెడ్యూల్ కులాలు ,షెడ్యూల్ తెగలు,సీనియర్ సెటిజన్లు ,మధ్య వ్యసనం,మాదక ద్రవ్యాల దుర్వినియోగబాధితులు, లింగమార్పిడి వ్యక్తులు,యాచకులు, మెన్యువెల్ స్కవెంజర్స్,సంచార తెగలు ,ఆర్థికంగా వెనుకబడిన వారు వైకల్యాలున్న వ్యక్తులు సమాజంలోని వివిధ విభాగాల ద్వారా సంక్షేమం కోసం వివిధ చట్టాలు పథకాల అమలు పై చింతన్ శివిర్ లో చర్చ. ఈ చింతన్ శివిర్ కార్య క్రమం లో రాష్ట్ర మంత్రులతో పాటుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయదేవి,మరియు బీసీ ,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొనున్నారు,

## బీజేపీ, బిఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ..

అవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థిని పెట్టలేదు.. మేము బీజేపీ కి సపోర్ట్ చేసే పరిస్థితి లేదు రాదు.మేము తటస్థంగా ఉన్నాం అలా అని ఏ పార్టీకి మద్దతు తెలపడం లేదు. అలాంటప్పుడు బిఆర్ఎస్ బీజేపీ కి మద్దతు తెలుపుతుందా అని ప్రశ్నించారు. మీ ఇద్దరి రాజకీయ అవగాహన మేరకే నామినేషన్ వేశారా ...? బీజేపీ ఎలా గెలుస్తుంది క్రాస్ ఓటింగ్ ఎంకరేజ్ చేస్తున్నారా అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఖరి పై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజసింగ్ విమర్శల నేపథ్యంలో కిషన్ రెడ్డి గారు బిఆర్ఎస్ నాయకునికి బినామీ గా వ్యవహరిస్తున్నారని ప్రజల్లో చర్చ జరుగుతుందని తెలిపారు.ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థిని పెట్టకుండా బీజేపీ కి లోపాయికారి ఒప్పందంతో మద్దతు తెలిపిందని ఇప్పుడు కూడా బీజేపీ కి ఇంటర్నల్ మద్దతు తెలిపేలా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

# బుల్కాపూర్ వార్డులో ఘనంగా సీతారాముల కల్యాణమహోత్సవం

### పూజలో పాల్గొన్న జూలకంటి నందిత వేణుగోపాల్ రెడ్డి





**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 6**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో మాజీ కౌన్సిలర్ జూలకంటి లక్ష్మమ్మ రాంరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని కౌన్సిలర్ లక్ష్మమ్మ రాంరెడ్డి కొడుకు కోడలైన జూలకంటి నందిత వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 39 సంవత్సరాలగా సీతారాముల కళ్యాణం తమ కుటుంబం చేతుల మీదుగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. రామ నామంతో భారతీయులకు విడదీయలేని అనుబంధం ఉందని, నేటికీ రాముని బాటలో నడిచే భారతీయులకు ఎందరో ఉన్నారని అన్నారు. రామనామం చిరస్మరణీయం అని, ఒకే మాట ఒకే బాణం అనే రాముని మాటలు భారతీయులకు ఎంతో ఆదర్శ ప్రాయం అన్నారు. గ్రామస్తులందరూ ఒకే వేదికపై చేరుకొని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. సీతారాముల కళ్యాణం అనంతరం గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు అన్నప్రసాదన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సకల గుణాభి రాముడు, పితృవాక్య పరిపాలకుడు, ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు

● **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి ఏప్రిల్ 6 వెలుతురు:**

శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని, రాముని సుగుణాలు, అచరణీయం, అనుసరణీయం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుందన్నారు. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం....జిల్లా గణేష్ నేత...

**కూకట్ పల్లి ఏప్రిల్ 6 వెలుతురు:**

శ్రీరామ నవమి పర్వదినాను పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మబండ , ఎన్టీఆర్ నగర్, ఆశానగర్ లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదు. అబద్ధం ఆడలేదు. ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు మన అందరిపైన సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ



శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకుడు - ప్రేమ కుమార్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 6 వెలుతురు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,ఎన్ .నాగేంద్ర , వేముల మహేష్ , కలిగినీడి ప్రసాద్, పోలే బోయిన శ్రీనివాస్ , మండల రమేష్, గడ్డం వీర , పాదం సూర్య, మోహన్ , పులగం సుబ్బు, పాండు తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల అధ్యక్షుని ఇంటికి విచ్చేసి పరామర్శ

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 6 :**

మండలంలోని పంతంగి గ్రామం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ భార్య నవనీత అనారోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఆసుపత్రిలో వైద్యం చేయించి ఆదివారం రోజు ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి సతీమణితో కలసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఆ తర్వాత సన్న బియ్యం లబ్ధిదారుడైన పోయే దేవేందర్ ఇంట్లో వారి కుటుంబంతో కలిసి సన్న బియ్యంతో వండిన భోజనం ఎమ్మెల్యే వారి సతీమణి తో కలిసి చేసి భోజనం చేసి పేదలకు రెండు పూటలా కడుపునిండా భోజనం పెట్టే పథకం తెచ్చిన ప్రభుత్వంలో ఉన్నందున చాలా సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి



చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, బోయ రామచంద్రం, కడగంచి జనార్ధన్, వెంకటేష్, చీరిక అంజిరెడ్డి, ఉబ్బు వెంకటయ్య, చింతల దీపరాజు, రాచకొండ బార్గవ్, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రపంచ దేశాలు సైతం హిందూ ధర్మం, సంప్రదాయాల వైపు చూస్తున్నాయి

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**

ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని బోరాజ్. పిప్పర్ వాడ రామాలయంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ఇప్పటి వరకు 40 రామాలయాలు నిర్మాణం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తను వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు భారతీయ జనతా పార్టీ నాయకులు అశోక్ రెడ్డి ముకుంద రత్నాకర్ రెడ్డి ఆదిత్య భూమన్న సుభాష్ రాజు రాజన్న తదితరులున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 6**

శంకరపల్లి మండలంలోని చిన్న శంకరపల్లి గ్రామానికి చెందిన బద్ధం హన్మంత రెడ్డి తండ్రి పండురంగా రెడ్డి వయస్సు 48 సంవత్సరాలు గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ సబ్యులతో గొడవ పడుతున్నాడని, ఇదే విషయంలో భార్య మరియు కొడుకులతో గోడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయాడని, మళ్ళీ ఇంటికి రాలేదని కనపడటం లేదని శుక్రవారం నాడు అతని భార్య బద్ధం అనిత ఫిర్యాదు మేరకు శంకరపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆదివారం ఉదయం అందాజ 08 గంటలకు స్థానికుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి చిన్న శంకరపల్లిలోని తన స్వంత వ్యవసాయ భూమిలో మృతునిగా పడి ఉన్నదని తెలిసి, పోలీస్ వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని వారి కుటుంబ సబ్యుల మరియు ఇతరుల సమక్షంలోనే పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం కి చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించతమైనది. మృతుడి కుటుంబ సబ్యులు, బందువులు మరియు ఇతరుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి ఆర్థిక కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొని చని పోయినాదని తెలుస్తున్నది. సరైన మరణ కారణం పోస్ట్ మార్టం తదుపరి నివేదిక ద్వారా తెలుసుకొని దర్యాప్తు చేస్తామని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు అరవింద్ రెడ్డి, ప్రణీత రెడ్డి.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..



**కూకట్ పల్లి ఏప్రిల్ 6 వెలుతురు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని శ్రీ శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో స్థానికులు మోహన్ ముదిరాజ్ తో కలిసి నాయకులు ఏకాంత్ గౌడ్, స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్, ఆలయ అధ్యక్షులు వినయ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్, శ్రవణ్, మహేష్ గౌడ్, ఆలయ అర్చకులు నరేష్ పంతులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..



**కూకట్ పల్లి ఏప్రిల్ 6 వెలుతురు:**

శ్రీరామ నవమి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఏసిపి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ తులసి రావు లతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి ఏప్రిల్ 6 వెలుతురు:**
శ్రీ రామ నవమి పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ నిర్మించిన సాయిబాబా మందిరం, దత్తాత్రేయ కాలనీ, శివమ్మా కాలనీ, ఆశానగర్, ఎల్లమ్మబండ చౌరస్తా లోని ఆంజనేయస్వామి ఆలయం, ఎన్టీఆర్ నగర్, చంద్రమ్మ కాలనీ, ఆల్విన్ కాలనీ 2వ, ఫేస్, ధరణి నగర్, తులసి నగర్, ఆల్విన్ కాలనీ 1వ ఫేస్, సాయి నగర్ వెస్ట్, ఆల్విన్ కాలనీ 2వ ఫేస్ లోని నల్లపోచమ్మ దేవాలయం, కాలనీ లలో కాలనీవాసులు ఏర్పాటుచేసిన శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగదభిరాముడు, సకల గుణధాముడైన సీతారామచంద్రమూర్తిని స్మరిస్తూ అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండగ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లికార్జున స్కూలు వార్షికోత్సవంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 6 :**
పట్టణంలోని మల్లికార్జున పాఠశాల యాజమాన్యం 35వ వార్షికోత్సవాన్ని ఘనంగా S.M రెడ్డి గార్డెన్లో నిర్వహించారు. మారెపల్లి మల్లారెడ్డి గ్రామీణ వాతావరణంలో చదువు కొరకు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని అందరికి విద్యను అందించాలనే పట్టుదలతో మల్లిఖార్జున ఉన్నత పాఠశాలను 1990 లో స్థాపించారు అనేక ఆటుపోటులు ఎదుర్కొంటు పాఠశాలను ప్రగతి పథంలోకి తీసుకెళ్తున్నారు SSC పరీక్షలలో పలుమార్లు మండల స్థాయి, జిల్లాస్థాయి, మరియు రాష్ట్రస్థాయిలో రాణించి గౌరవాన్ని పొందారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. 2021 - 22 విద్యా సం?లో తల్లిదండ్రుల మరియు శ్రేయోభిలాషుల కోరిక మేరకు విద్యానగర్లో ఒక బ్రాంచ్ని స్థాపించడం జరిగింది. ప్రతి విద్యార్థికి విజ్ఞానం, క్రమశిక్షణ, ఉత్తమ విలువలు అందించడం మా పాఠశాల ప్రత్యేకత నూతన తరానికి అణుగునంగ సమగ్ర విద్యను, పాఠ్యాంశాల కృత్యాలను (Activity), తల్లిదండ్రులకు తెలియపరుస్తున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండల A.C. P మదుసూధన్ రెడ్డి, M.E.O E. గురువా రావ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య మరియు క్రమశిక్షణ గూర్చి పలు సూచనలు తెలియచేశారు పాఠశాల కరస్పాండెంట్ మారెపల్లి మల్లారెడ్డి, పిన్సిపల్ సుధీర్, విద్యానగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ తోట లక్ష్మిదేవి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 6 :**
భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డులో, 30,31,34 బూతులలో అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. భారత రత్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బీహార్ వాజ్పేయి మరియు లాల్ కృష్ణ అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, మాజీ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం, వనం ధనంజయ, కట్ట కృష్ణ,కాసుల వెంకటేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, బండారు మహేందర్ రెడ్డి, బుడ్డ సురేష్, గోశిక పురుషోత్త, తడక సురేఖ, గోశిక నీరజ, లత, లక్ష్మమ్మ, భాస్కర్, చింతగింది సంపత్, జిల్లా నారాయణ, గంజి మార్కండేయ, గోషిక నరహరి, భానుచందర్ బాలరత్నం, బాతరాజు సంజీవ, బూత్ అధ్యక్షులు సత్తిరెడ్డి , ఇటకాల దామోదర్ రెడ్డి అన్న మోని రాజేష్ ,మార్గం స్వామి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 6**
బిజెపి పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ రోడ్డుమీద ఎస్బిఐ పాత ఏటీఎం సెంటర్లో మరియు మునిపంపుల,దుబ్బాక ఇంద్రపాలనగరం గ్రామాల్లో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ, మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు. మరియు కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అభిమానులకు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని మరింత శక్తివంతంగా, తీర్చు





దిద్దుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, కటుకూరి బిక్షపతి, సిందం లింగయ్య, కూనూరు సుధాకర్, యాదాసు లక్ష్మణ్, కొడారి వెంకటేష్ యాదవ్, రాజన్న, రమేష్, డోగిపర్తి భాస్కర్, కడగంచి జంగయ్య, నకిరేకంటి సుదర్శన్ మన్నెం పద్మా రెడ్డి, గంజి రామ, లక్ష్మయ్య, మిరియాల శ్యాంసుందర్, గొరిగే బీరప్ప, మోటి బీరప్ప, రుద్రా గణేష్, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, బూడిద కిరణ్ ,సురివి హరిబాబు, కర్నాటి నరేష్, నేత వడ్డేపల్లి శ్రీనివాస్, పొట్లపల్లి మురళి, క్యాస సత్యనారాయణ, కట్కూరి అరవింద్, కే.వేణుమాధవ్, బర్ల సాయికుమార్, బోడ యాదగిరి, గోరిగే బాలకృష్ణ, నకిరేకంటి రవి,వంగాల లక్ష్మణ్, గర్దాసు నాగేష్, పడాల చంద్రయ్య, శ్రీరాములు, జోగురమేష్, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెన్న బీజేపీ జెండా ఆవిష్కరణలు

- ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- సంస్థాన్ నారాయణపురం బీజేపీ మండల శాఖ





**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఏప్రిల్ 06**
భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మండలం కేంద్రంలోని 98వ బూత్ లో, లచ్చమ్మగూడెం గ్రామంలో,పుట్టపాక గ్రామంలో, గుజ్జ గ్రామంలో మల్లారెడ్డిగూడెం గ్రామంలోఅల్లందేవిచెర్వు గ్రామంలోబీజేపీ జెండాలను ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1980 లో మొదలైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం నరేంద్ర మోడీ నేతృత్వంలో వరుసగా మూడుసార్లు గెలిచి, గత 11 సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గారు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కిలి రాజు యాదవ్ జిల్లా నాయకులు వంగరి రఘు,దాసోజు వెంకటాచారి,సంఘీశెట్టి లక్ష్మినారాయణ, సంపతి సుధాకర్ రెడ్డి,ఉష్కాగుల గిరిబాబు,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,బూస శీను,ఎలిజాల శీను,నర్రి నర్సింహా,నెల్లికంటి శ్రీశైలం ,గోల్లూరి సాయి, వీరమళ్ళ అరుణ్,బద్దం యాదయ్య, కిరణ్, చక్రి ,గూడూరు మంజునాథ్ రెడ్డి బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివ రామాంజనేయులు ఆలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం






**రామన్నపేట వెలుతురు ఏప్రిల్ 6**
శ్రీ రామ నవమి శుభాకాంక్షలు. నీర్నెముల గ్రామంలో శివ రామాంజనేయ ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కనుల పండుగ గా జరిగింది. ప్రతి సంవత్సరం సీతారామకళ్యాణంలో దొంతరబోయిన రామ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు నిర్వ హిస్తున్నారు. మరియు అన్నదాన కార్యక్రమం కూడాచేస్తున్నారు. కీ. శే. రామలక్ష్మయ్య తన జీవిత కాలంలోజీర్ణావస్థలోవున్న ఆలయాన్ని పునర్నిర్మాణానికి తోడ్పడినారు. గ్రామ ప్రజలు సహకారం అందించునట్లు ప్రోత్సహించారు. గ్రామ ప్రజల దాతల సహకారంతో పురోహితులు బ్రహ్మ శ్రీ సత్యనారాయణ పంతులు శివాలయం, రామాలయం నిర్మాణానికి పూనుకొని భగవత్కృపతో కృతకృత్యులయ్యారు. రామలక్ష్మయ్యగారి కుటుంబ సభ్యులు సీతారామ లక్షణ, ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాల దాతలుగా వున్నారు. గత ఇరువదిసంవత్సరములనుండి శ్రీ రామనవమికి సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నారు. అదేవధంగా ఆలయ అభివృద్ధి కి తోడ్పడుతున్నారు. పురోహితులు సత్యనారాయణ పంతులు ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో మండపం నిర్మించుటకు కొన్ని సిమెంటు స్తంభాలు ఖరీదు చేశారు. మొత్తం ఇంకా ఐదు లేక ఆరు లక్షల ఖర్చుతో మండపంతో ఆలయప్రాంగణ విస్తరించుటకు వీలు కలుగుతుందన్నారు. దాతల సహకారంతో ఈవధంగా ఆలయాన్ని మంచి ఆధ్యాత్మిక మందిరంగా విస్తరిస్తామని తెల్పినారు. కీ. శే. దొంతరబోయిన రామలక్ష్మయ్య జ్ఞాపకార్థం దొంతర బోయిన సక్కుబాయి, దైవాధీనం, ధర్మావతి, కృపాసాగర్, మహేశ్వరి, లీలా కషోర్ కుమార్,నవీన్ కుమార్, శశికళ, దివ్యశ్రీ,తనిష్క,యోగిత, హనీష్,రాహుల్,వాణి, వాసవి మొదలగు వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు వీధుల్లో శోభాయాత్ర నిర్వ హించారు.

## యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

- పోటీతత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 6**
విద్యార్థులు వారు పాల్గొనే ఏ క్రీడలో అయినా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి విజయం కోసం పోరాడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి అన్నారు. ఆదివారం నాడు రామన్నపేట పట్టణ కేంద్రంలో నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో, మరియు మండల నాయకుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన మైదానంలో రామన్నపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 3 టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో మైదానంలో బ్యాటింగ్ చేసి అలరించారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి ఎదగాలని ఆయన కోరారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనపరిచినప్పుడే విజేతలుగా నిలుస్తారన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజం అని, ఓడినవారు. మరోసారి గెలుపునకు ప్రయత్నించాలనీ సూచించారు. ఆటలతో శారీరక దారుఢ్యం మెరుగుపరడమే కాకుండా మానసికోల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పొందాలని అన్నారు.

## అనంత స్వర్ణ గిరిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 6**
అనంత స్వర్ణ గిరి ( కక్కిరేణి , మాంద్ర మరియు చిన్న తుమ్మలగూడెం గ్రామాల పరిధిలో ఉన్న) దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి కక్కిరేణి , మాంద్ర , చిన్న తుమ్మలగూడెం గ్రామల పరిధిలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులైనారు .ఇష్ట నైవేద్యమైన వడపప్పు , బెల్లం పానకం తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి , పిట్ట కృష్ణారెడ్డి , కిషన్ రావు , సామజిక కార్యకర్త వేముల సైదులు , ఆవుల జానయ్య , సైదులు వర్రె , నరసింహ , అయ్యప్ప రెడ్డి , కృష్ణారెడ్డి , బిక్షం రెడ్డి ,యాట వెంకన్న , సుమిత్రమ్మ ,సత్తయ్య ,రామచంద్రారెడ్డి ,రమేష్ ,వెంకటేశ్వర్లు , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 06 .**
మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద శంకరంపేట లోని బిజెపి కార్యాలయంలో ఆదివారం మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.. భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ అన్నారు... దేశం మొత్తం లో యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. రాజమళ్ళ సాయిలు.. రాజు భూషణం.. సురేష్.. కృష్ణ. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాద యాత్ర చేసిన బృందం సభ్యులకు ఘన సన్మానం



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ భీమ్ నగర్ కాలనీ నుండి పాద యాత్ర చేసి ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి దర్శనం విజయవంతంగా పూర్తి చేసిన శుభ సందర్భంగా వారిని వారి మిత్ర బృందం సభ్యులు ప్రదీప్ కుమార్, సతీశ్ కుమార్, శివశంకర్, గొల్ల నర్సింలు పూల మాల శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియ చేశారు. ఈ పాద యాత్ర లో తిరుమలేశ్, భరత్ రాజ్, నరేష్, మచ్చేందర్, మోహన్ రాజ్, కులకర్ణి పాల్గొన్నారు. వారి బృంద సభ్యులు తిరుమలేశ్ మాట్లాడుతూ గతం లో కూడా తాము కోహీర్ నుండి రేజింతల్ సిద్ధివినాయక స్వామి దర్శనం చేసుకున్నామని దేవుడి ఆశీసులు ద్వారా యాదగిరి గుట్ట నరసింహ స్వామి దర్శనం చేసుకోవాలని ఉందని తెలిపారు. తమకు ఎల్ల వేళల సహాయ సహకారాలు అందిస్తున్న మిత్ర బృందం సభ్యులకు ధాన్య వాదాలు తెలిపారు.

## సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు,ఎల్ బి నగర్,ఏప్రిల్ 6:**
శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మన్సూరా బాద్, లింగోజిగూడ డివిజన్ లతో పాటు ఏర్పాటు చేసిన పలు మండపాలను, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు,

# సంపాదకీయం..

## గ్రామాల్లో పర్సంటేజీల పంచాయితీలు

పంచాయతీలలో పక్కగా రోడ్ల తో పాటు ఇతర నిర్మాణాలను పక్కాగా కాంట్రాక్టర్లతో చేపించేందుకు ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయ డం జరిగింది. కాగా అధికార యంత్రాంగం ఆ శాఖ ఎందుకు ఉందో అనే విషయాన్ని మర్చిపోయినట్లు కనిపిస్తుంది.ప్రతి పనికి ఓ పర్సెంటేజీ అధికారి హెూదాన్ని బట్టి అంతర్లింగానే పర్సంటేజీల పర్వం కొనసాగు తుందని ఆరోపణలు బలంగా ఉన్నాయి. పనులు చేయించడంలో పర్సంటేజీలు తీసుకుంటున్నట్లు ఆధారాలు లేకపోయినప్పటికీ కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను చూస్తే పర్సంటేజ్ లో ఉన్నందుకే ఈ పనులు ఇలా నాసిరకంగా ఉన్నాయని ఆలోచన మనకు తప్పదు.నిబంధనలో *100%* పాటించకపోయిన పరవాలేదెమో కనీస నిబంధనలు పాటించిన వేసిన సిసి రోడ్లతోపాటు నిర్మించిన బిల్డింగులు కూడా నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. నామమాత్రంగా పర్యవేక్షణ చేయడం ద్వారా నిర్మాణంలో నాణ్య త లోపిస్తుంది. అధికారులు పర్యవేక్షణ తగ్గింది.. పనులు చేయకంటే ముందే ఆ పనులకు ఉపయోగిస్తున్న సిమెంటు, కంకర, ఇసుకలతో ట్యూబ్ టెస్ట్ చేయవలసి ఉం టుంది.దాదాపు *15* రోజులపాటు ఈ టెస్ట్ కి సంబంధించి పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత *80* క్వాలిటీ ఉన్నట్లు తేలాలి. అప్పుడే నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకు ఉపయోగించి నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉంటుంది. కాగా అవేవి ఇక్కడ పట్టవు. అధికారులకు ఈ టెస్టులు చేయడమే మర్చిపోయారు..కేవలం నమామాత్రంగా పర్యవేక్షణ చేస్తూ పనులు చేశారా ? బిల్లులు మంజూరు చేసామా ? మళ్లీ కొత్త పని వచ్చిందా మరో కాంట్రాక్టుకు ఇచ్చామా ? అది పూర్తయిందా ? ఈ విధానంతోనే యేండ్ల తరబడి సిసి రోడ్లతో పాటు వివిధ బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయి.

అసలు నిబంధనలు ఎందుకు ఉన్నట్టు...?

ఒక్క క్షణం ఆలోచించండి... ప్రతినెల ఒక సామాన్యుడు నల్ల బిల్లు కట్టకుంటే ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికార యంత్రాం గం కోట్లాది రూపాయలు దుర్యోగం అవుతున్న ఎందుకు నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందో ఆలోచించండి. తప్పు ఎక్కడ జరుగుతుంది ? ఎందుకు జరుగుతుంది..?ఇలా నాణ్యత లేని సిసి రోడ్లు వేసి బిల్లులు మంజూరు చేసి తీరా అది గ్రేస్ పీరియడ్ కాకముందే వేసిన సిసి రోడ్డు పోయినప్పటికీ కూడా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఉన్నత అధికారులు, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తేనే ప్రభు త్వం లక్షలను .. ప్రజలు పెట్టుకున్న నమ్మకాలను నిజం చేసే అవకాశాలు మెండుగా ఉంటాయి.

– ఎవరు బాధ్యులు...?

పర్యవేక్షణ చేయవలసిన పంచాయతీరాజ్ శాఖ సిసి రోడ్లతో పాటు ఇతర నిర్మాణ పనులలో అంతంత మాత్రమే పర్యవేక్షణ చేస్తుంది. క్వాలిటీ కంట్రోల్ అనుమతులు కూడా కొన్ని విభాగాలలో ప్రైవేట్ వారికి సైతం ఇవ్వడం జరిగింది. ఎవరి లెక్క వారు తీసుకొని ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తే నష్టపోయేది జనమే.. జనం చెల్లించిన పన్ను రూపకంగా వచ్చిన డబ్బులు.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రజలకు నాణ్యతగా అందవలసిన పనులు అందడం లేదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.నియోజకవర్గంలో ఇటీవల సిసి రోడ్లు వివిధ పనులు వేగవంతంగా జరిగాయి. సంబంధిత అధికారులతో కాంట్రాక్టర్లు పర్సంటేజ్ లకు సంబం ధించి అంతర్లేనంగా గొడవకు దారి తీసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇకనైనా ఉన్నత అధికార యంత్రమైన కనీసం నెలలో ఒక్కసారైనా గ్రేస్ పీరియడ్ పూర్తి చేసుకున్న సిసురులను పరిశీలించి బాధ్యతలపై చర్యలు తీసుకుంటే వేస్తున్న రోడ్లు నాణ్యతగా వేసే అవకాశం ఎంతైనా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. శాఖ పరిధిలో సిసి రోడ్లు, వివిధ బిల్డింగ్ నిర్మాణం చేపట్టినప్పటికీ ఎక్కడ కూడా కాంట్రాక్టర్ నుంచి పర్సెం టేజీలు తీసుకునే పరిస్థితి లేదు. ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ముందుకు సాగుతున్నాం. నా పరిధిలో ఒక ఫైల్ కూడా పెండింగ్ పెట్టను. అలా పెడితే పర్సంటేజ్ కోసమే ఆపినట్లు తెలుస్తుంది.నా కింది స్థా యి అధికారులు ఎవరైనా ఎక్కడైనా ఇబ్బందులు పెడితే నా దృష్టికి రాలేదు. అలా వస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కాంట్రాక్టర్ నుంచి పర్సంటేజ్ తీసుకొని పనులు నాణ్యత లేకుండా చేయవలసిన అవసరం లేదు. ప్రతి పనిలోనూ నాణ్యతను పాటిస్తున్నాం.

# ధనసిరి గ్రామంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగనాథ్...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ధనసిరి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బూత్ అధ్యక్షులు కళాకారుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి 1980 ఏప్రిల్ 06 స్థాపించబడి అంచలంచెలుగా ఎదిగి ప్రపంచంలో నే అత్యధికంగా సభ్యత్వం గల పార్టీగా సుమారు 18 కోట్ల పైగా సభ్యత్వంతో, దేశంలో అత్యధిగా రాష్ట్రలలో అధికారంలో ఉంటూ, 3వ సారిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాని అభివృధి చేస్తూ ప్రపంచలోనే భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధిచెందుతుందని పేర్కొన్నారు. బిజెపి కార్యకర్తలు పార్టీ క్రమశిక్షణతో సమాజంలో సమాజ సేవ కోసం, దేశభక్తి కోసం పనిచేస్తున్నారన్నారు. అనేక మంది పార్టీ పెద్దల సామాప్రకాశ్ ముఖర్జీ, పండిత్ దీందాలు ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ, సుష్మా స్వరాజ్ తదితర నాయకులను ఆదర్శం తీసుకొని పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తూ ఒక సైనికుల పనిచేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న, మల్లికార్జున స్వామి,సిద్ధప్ప, సుధాకర్ రెడ్డి, సుధాకర్, సంతోష్, సుదర్శన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దేవరాజు, సంజు కుమార్, నాగయ్య స్వామి, సునీల్ కుమార్, భీంషా, మహేష్ రెడ్డి,నగేష్,అనిల్, ఓంకార్, మల్ రెడ్డి, దత్తాత్రి, అశోక్, అంజప్ప, ప్రభు, శ్రీమంత్, సంగమేశ్వర్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం

- జేపల్లిలో ఘనంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం...
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...
- బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న పార్టీ నాయకులు, గ్రామస్తులు..



**వెలుతురు, చారకొండ 06ఏప్రిల్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేదల కు వరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ నృపాల్ నాయక్ అన్నారు. నాగర్ కర్నూ లు జిల్లా, చారకొండ మండలంలోని జేపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డీ సిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు పాలది బలరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. పేదలు కూడా సంపన్నుల తో సమానంగా సన్న బియ్యం తినే విదం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం గొప్ప విషయం అన్నారు. దేశం లోనే మొట్టమొదటి సారిగా సన్న బి య్యం పథకాన్ని, తెలంగాణ రాష్ట్రం లో ప్రారంభించిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిదే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణ యంచారి త్రాత్మకమని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందని అ న్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. సామాన్య ప్రజల ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయ మని పేర్కొన్నారు. ఇంతటి మహ త్తర పథకాన్ని ప్రవేశ పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, కల్వకుర్తి ఎ మ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముందుగా పెద్ద ఎ త్తున బాణా సంచాకాల్చి, సీఎం రే వంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామస్వా మి, జయందర్, శ్రీను ఇందిరమ్మ కమిటీ సభ్యులు పవన్ నాయక్, అశోక్ రాథోడ్, డీలర్ అల్వాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ మల్లెపాకుల పరుశురామ్, గ్రామస్తు లు యం. బస్వ లింగం, లక్ష్మి, మాధ వి, జంగమ్మ, వెంకటమ్మ, గ్రామనా యకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో వైభవంగా సీతారాముల కల్యాణం

**హాజరైన బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దంపతులు**







**వనపర్తి వెలుతురు ఏప్రిల్ 06:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలో సీతా రాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో, కొత్తకోట మున్సిపాలిటీలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో మరియు పెద్దమందడి మండలం చిల్కటోనీపల్లి గ్రామంలో నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకలకు బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు విచ్చేసిన రాచాల దంపతులను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ సీతారాముల వారి చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి, మంచి పంటలు పండి, రైతులకు అధిక రాబడి రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని పార్లమెంటులో ఆమోదం పొందేలా చూడాలని సీతా రాములను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, ఏదుల మాజీ సర్పంచ్ మశన్న, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, ఏదుల మండల అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, రామన్ గౌడ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా జరిగిన బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 6:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పార్టీ జెండాను ఎగురావేసి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతా వాదానికి కట్టుబడి అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో బీజేపీ పార్టీ ముందుకు సాగుతుందన్నారు అమిత్ షా నాయకత్వంలో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించి.నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భారతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమై భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులకు, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు ,ఈ కార్యక్రమం లో డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాలా నాయకులు, భాజపా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ కాలనీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు






**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:** గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు భారీ ఎత్తున హాజరై స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు హాజరైన ఉషోదయ కాలనీ ప్రెసిడెంట్ వి.భూజేందర్ కుమార్, వైస్ ప్రెసిడెంట్స్ వి లక్ష్మి, గోవింద్లాల్ కార్వా ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్ కోశాధికారి,ఎ.ఆనంద్ మోహన్ కార్యదర్శి,ఎ.జయప్రకాష్ సాంస్కృతిక కార్యదర్శి ఎల్. త్రినాథ్ రావు స్పోర్ట్స్ సెక్రటరీ ఎ.అన్ను ఆనంద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సి. భాస్కర్ రావు M.లాలితా పి. సుబ్బా రావు M.శివ రెడ్డి ఎన్. విస్వేశ్వర రావు హనీఫ్జి కె. చంద్ర సేఖర్ పి. హనుమంత రెడ్డి టి. కృష్ణ ఎండి. అబ్దుల్ హక్ కె. రమణ మోహన్ జి. అనురాధ. ఉషోదయ కాలనీ వాసులు తదితరులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.

# మనోహరాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించిన మండల నాయకులు



**మనోహరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:** భారత్‌ను విశ్వగురువుగా నిలబెట్టాలనే అకుంఠిత దీక్షతో దేశ యోగక్షేమానికి అంకితమైన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపన దినోత్సవ సందర్భంగా మనోహరాబాద్ మండలం లో పలు గ్రామాల్లో (కాళ్లకల్), (ముప్పిరెడ్డిపల్లి), (కూచారం), (దండుపల్లి), (రామాయపల్లి), (పోతారం), (లింగారెడ్డిపేట), (పరికిబండ) గ్రామాల్లో పార్టీ జండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల పౌరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేంద్ర చారి, మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్, సందా ఐలయ్య, సీనియర్ నాయకులు పురం మహేష్ ముదిరాజు, ప్రభాకర్ గౌడ్, ఎలేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, కొల్తూరి నరేష్ గౌడ్, నర్సింలు, కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్, మురళి, కుమ్మరి నాగరాజు, ఎర్ర కృష్ణ, నాగేందర్, ఉసిరికపల్లి రాజు, దుర్గేష్, నారం రాజు, తలారి రమేష్, ఏమ నాగరాజు, బడికోల్ భూపాల్ రెడ్డి, కిరణ్ కుమార్, మంచి గిరీష్,వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్, రితేష్ ముదిరాజ్, ఎల్ శేఖర్ గౌడ్, నేర్చుకుంటా కిరణ్

# ఘనంగా సీతారాములవారి కళ్యాణం





**చందూరు వెలుతురు ఏప్రిల్ 06:** చందూరు మున్సిపాలిటీ అంగడిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో రాములవారి కళ్యాణం జంటలు నేలపట్ల కుమార్ దంపతులు,నేలపట్ల శ్రీధర్ దంపతు గ్రామ పెద్దలు మాజీ సర్పంచు నల్లగంటి మల్లేశం, సిలివేరు బిక్షపతి, శేఖర్,పెద్దగాని నకిరేకంటి లక్ష్మయ్య ,లక్ష్మయ్య, గండు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## గూడపూర్ గ్రామంలో పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

- ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు



**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 06:**
గూడపూర్ గ్రామంలో పార్టీ 45వఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూత్ అధ్యక్షులు వేముల శ్రీరంగం మేడి పెద్దలు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ హాజరై మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై క్రమశిక్షణ అంకుటిత దీక్ష అంకిత భవానికి ప్రతిరూపమై దేశ అభివృద్ధిలో నిరంతరంగ నిమగ్నమై ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమ్మం పాటి నరసింహ కిసాన్ మోర్చా మండల అధికార ప్రతినిధిదేశి వెంకన్న గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్ నారబోయిన మల్లేష బూత్ అధ్యక్షులు మేడి పెద్దలు వేముల శ్రీరంగం దర్శనం అఖిల్ గుండెబోయిన ప్రవీణ్ బైరి కొండ నవీన్ మామిడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కొమ్మాయిగూడం గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 6**
కోమ్మాయిగూడెం గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, ఊరంతా మమేకమై రాముల వారి కళ్యాణం నిర్వహించారు. అదనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడికి మూడు ఫ్యాన్లు బహుకరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 6**
గ్రామం కోమ్మాయిగూడెం 1996, 1997 ,టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు సీతారాముల కళ్యాణం రోజున దేవాలయానికి మూడు ఫ్యాన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, రమేష్, కృష్ణ, శీను, స్వామి, రాములు, వెంకటేశం, శ్రీశైలం , వెంకటరమణ, ఐలయ్య, మల్లేశ్ నరసింహ, నాగభూషణ్, లింగస్వామి, మధు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



*ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ సందర్భంగా తూర్కయంజాల్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బొడ్డు సుక్కయ్య ఈ యొక్క పతాకావిష్కరన చేశారు ఈ యొక్క కార్యక్రమంలో బొడ్డు సుబ్బయ్య గారికి పుట్టపాక అశోక్ గారికి గంగిరెడ్డి జగన్ గారికి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.*

తూర్కయంజాల్ వెలుతురు ఏప్రిల్ 06:



*శ్రీరామనవమి సందర్భంగా అడిగ్మెంట్ ఆంజనేయ స్వామి గుడిలో సీతారామ కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నాము ఎంబి కృష్ణ యాదవ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, యాదగిరి, బండి రమేష్, రాజు, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.*

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:

# కుర్మపల్లిలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల ఆదరణ కోల్పోయాయి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్
- రాజీవ్ యువ వికాసం పేరుతో రాష్ట్ర యువతను మోసం చేసే ప్రయత్నం
- ప్రజలు అధైర్య పడకూడదు రాబోయేది బిజెపి ప్రభుత్వం
- బిజెపి నేత దావ శ్రీనివాసులు



**చింతపల్లి వెలుతురు న్యూస్ ఏప్రిల్ 06:**
దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి బిజెపి నాయకులు దావ శ్రీనివాసులు పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో కట్టుబడి ఉండాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే కార్యకర్తలను, నాయకులను పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడిన ప్రజలు దొంగల చేతులలో అధికారం పెట్టామని బాధపడుతున్నారు ఇచ్చిన హామీల నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైనదని ఆయన విమర్శించారు కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పేద ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నేడు రాష్ట్రంలో జరుగుతున్న మరణ హెూమం, భూ అక్రమ దందా, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమైనదని హెూంశాఖ మంత్రి లేని రాష్ట్రముగా తెలంగాణ మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆవిర్భావ సభ కార్యక్రమంలో ఆయన వెంట కురుమపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి అనిత,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వనం శశి కుమార్,మండల ప్రధాన కార్యదర్శి కట్ట సైదులు, ఉపసర్పంచి బోరిగం జంగయ్య, మేడిదొడ్డి సాయిబాబ,దోమకొండ మహేందర్,పుప్పాల శ్రీకాంత్, పట్నం దయాకర్,జిట్టాగోని శీను, కదారి వెంకటయ్య,కొంక మురళి, పట్నం లక్ష్మయ్య,మాజీ బూత్ అధ్యక్షులు కట్ట జంగయ్య మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా తూప్రాన్ లో సీతారాముల కళ్యాణ మహెూత్సవం చూసి తరించిన భక్తజనం

**వెలుతురు తూప్రాన్, ఏప్రిల్, 6:**
తూప్రాన్ లో అంగరంగ వైభవంగా కనుల పండువగా శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అత్యంత వైభవంగా జరిగింది. భక్తజనం సీతారాముల. కళ్యాణాన్ని చూసితరించారు. శ్రీరామనవమి సందర్భంగా రామాలయాన్ని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, భక్తులు శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తూప్రాన్ ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే రాములగడ్డపై స్వయంభువుగా వెలసిన రామాలయంలో రాములోరి కల్యాణ వేడుక ఆదివారం కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్య ధారణ చేశారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారని చెప్పారు. శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ ప్రాంతం వర్షాలతో శాష్యసామలంగా పంటలు పండాలని, పుష్కలంగా వర్షాలు పడాలని, రామాలయ దర్శనంతో



కళ్యాణం వీక్షించిన ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి దంపతులు, తాజా మాజీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ దంపతులు, సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాసాయిపేట ఆవుల రాజిరెడ్డి, ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బర్గుపల్లి ప్రతాప్ రెడ్డి, ఐ.వి.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కోడిప్యాక నారాయణ గుప్త, ఆలయ కమిటీ అధ్యక్షుడు బజారు రవీందర్, రామునిగారి శ్రీశైలంగౌడ్, చక్రవర్తి, స్వర్గం వెంకట నారాయణ, బాధే వాసుదేవ్, రేపల్లె శంకర్, మాలే కుమార్ గుప్త, బోల్లు నాగులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్, నందాల యాదగిరి, బొంది సిద్ధిరాములుగౌడ్, సామల అశోక్ కుమార్, మామిండ్ల రవికాంత్, మధు, గడ్డం వెంకటేష్, దుర్గం నగేష్, విష్ణు, బాలరాజు, కంచరి శ్రీహరి, మన్నె శ్రీనివాస్ రావు, మామిండ్ల అనిల్ కుమార్, మనోహరబాద్ మాజీ ఎంపిపి పురం రవి, కృష్ణారెడ్డి, తాటి విశ్వనాథ్, శ్యాం సుందర్ రెడ్డి, కమ్మరి శ్రీధర్, కుమ్మరి రఘుపతి, కుమ్మరి రమేష్, డాక్టర్ అప్సర్ భాయ్, బల్ రాంరెడ్డి, గరిగే నర్సింగ్ రావు, బాయికాది వెంకటేష్, చింతల దశరథ, బండమీద నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, అర్.నాగరాజు గౌడ్, నేత మహేందర్ రెడ్డి, తాదురీ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ను చుట్టేస్తున్న కేసులు





**విజయవాడ, ఏప్రిల్ 6, వెలుతురు**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

## షర్మిల తీవ్ర విమర్శలు

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇన్నిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు.స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

## 19న అవిశ్వాస తీర్మానం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 6, వెలుతురు**
విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ ఆఫీసియో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి.ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తామే పదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.